**రాగం** : ద్విజావంతి

**తాళం** :

**రచన** : అన్నమయ్య

**సంగీతం** :

**గానం** :

# 164. రామచంద్రుడితడు

ప॥ రామచంద్రుడితడు...

రామచంద్రుడితడు రఘువీరుడు

కామిత ఫలము లీయగలిగె నిందరికి

రామచంద్రుడితడు రఘువీరుడు

కామిత ఫలము లీయగలిగె నిందరికి

రామచంద్రుడితడు రఘువీరుడు ...

చ॥1 గౌతము భార్యా పాలిటి కామధేనువితడు

ఘాతల కౌశికుపాలి కల్పవృక్షము

గౌతము భార్యా పాలిటి కామధేనువితడు

ఘాతల కౌశికుపాలి కల్పవృక్షము

సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు

ఈతడు దాసుల పాలిటి ఇహపర దైవము

సీతాదేవి పాలిటి చింతామణి ఇతడు

ఈతడు దాసుల పాలిటి ఇహపర దైవము

రామచంద్రుడితడు రఘువీరుడు

కామిత ఫలము లీయగలిగె నిందరికి

రామచంద్రుడితడు రఘువీరుడు

చ॥2 పరగ సుగ్రీవు పాలి పరమ బంధువితడు

సరి హనుమంతూపాలి సామ్రాజ్యము

పరగ సుగ్రీవు పాలి పరమ బంధువితడు

సరి హనుమంతూపాలి సామ్రాజ్యము

నిరతి విభీషణుని పాలి నిధానము ఈతడు

గరిమ జనకు పాలి ఘనపారిజాతము

నిరతి విభీషణుని పాలి నిధానము ఈతడు

గరిమ జనకు పాలి ఘనపారిజాతము

రామచంద్రుడితడు రఘువీరుడు

కామిత ఫలము లీయగలిగె నిందరికి

రామచంద్రుడితడు రఘువీరుడు ...

చ॥3 తలప శబరి పాలి తత్త్వపు రహస్యము

అలరి గుహుని పాలి ఆదిమూలము

తలప శబరి పాలి తత్త్వపు రహస్యము

అలరి గుహుని పాలి ఆదిమూలము

కలడన్న వారి పాలి కన్నులెదుటి మూరితి

వెలయ శ్రీ వేంకటాద్రి విభుడితడు

కలడన్న వారి పాలి కన్నులెదుటి మూరితి

వెలయ శ్రీ వేంకటాద్రి విభుడితడు

రామచంద్రుడితడు రఘువీరుడు

కామిత ఫలము లీయగలిగె నిందరికి

రామచంద్రుడితడు రఘువీరుడు